క్లుప్తంగా

పల్లెల్లో 'బలగం' సినిమా ప్రదర్శన

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో కుటుంబ నేపథ్యంలో తీసిన బలగం సినిమాను ప్రదర్శిస్తున్నారు. మంగళవారం మంగాపురంతండాలో సర్పంచ్ భూక్యా సుధాకర్ ఆధ్వర్యంలో చూపించగా.. నాచేపల్లి గ్రామంలోనూ ప్రదర్శించారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను ఈ నెల 13, 14వ తేదీల్లో జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ కోరారు. మంగళవారం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో వర్ధంతి సభల పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, కరుణ్, వినయ్, నవదీప్ పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ పల్టీ..

ఒకరికి తీవ్ర గాయాలు

కామేపల్లి(కారేపల్లి): మోటార్ సైకిల్ అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండల పరిధిలోని కొత్తలింగాల నవదుర్గ పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం .. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన ఎట్టుపల్లి రంగయ్య మోటార్ సైకిల్‌పై కొత్తలింగాల నుంచి ముచ్చర్ల క్రాస్‌రోడ్డు వైపు వెళ్తుండగా గుంతను తప్పించబోయి అదుపు తప్పి పల్టీ కొట్టాడు. దీంతో రంగయ్యకు తీవ్రగాయాలు కాగా.. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

ఉచిత వైద్యశిబిరం

ఖమ్మంలీగల్: నగరంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ, ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా ప్రారంభించి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మంచి జీవనశైలితో ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. అనంతరం పలువురి మందులు, కంటి అద్దాలు అందజేశారు. సంస్థ నిర్వాకుడు బుగ్గవీటి శ్రీధర్, వైద్య సిబ్బంది జె.శ్రీనివాసరావు, సంధ్యారాణి, దయామణి తదితరులు పాల్గొన్నారు.

కిరాయి రేట్లు పెంచాలి..

ఖమ్మంక్రైం: వాహనాల కిరాయి రేట్లు పెంచాలని, వాట్సాప్ గ్రూపులను తొలగించాలని నగర ట్రావెల్స్ యజమానులు, ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ల నాయకులు తీర్మానం చేశారు. మంగళవారం ఖమ్మంలో నిర్వహించిన అసోసియేషన్ల సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ.షమ్మి, ప్రభాకర్, బుజ్జి, అబ్బాస్, ఉపేందర్, సైదిరెడ్డి శ్రీను, భద్రారావు, ప్రకాష్, జహంగీర్, రామారావు, నవీన్‌రెడ్డి, ట్రావెల్స్ ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ల నుంచి పెరుగు భిక్షం, సమ్మయ్య, నాగేశ్వరరావు, కమలాకర్‌రెడ్డి, రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దసరా
వినోద	బలగం
సాయిరాం	మీటర్
ఆదిత్య	దాస్ కా ధంకీ
శ్రీనివాస	రావణాసుర
సుందర్	ది పోప్స్ ఎక్సోర్సిస్ట్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	46		10
కాకర	46	చుక్కకూర	2
సోర కాయ	16		20
బీర	56	తోటకూర	2
దొండ	24		10
పొట్లకాయ	40	గోంగూర	3
చిక్కుడు	60		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	16		20
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		15
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	28		15
క్యాప్సికం	60	- ఖమ్మం గాంధీచౌక్	

మానవతావాది జ్యోతిరావు పూలే..

సామాజిక సంస్కరణల నాందికర్త, మానవతావాది జ్యోతిరావు పూలే సిద్ధాంతం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం పూలే జయంతి వేడుకలను ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, నాయకులు పూలే చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన పోరాడిన తీరును పలువురు వివరించారు. - సాక్షి నెట్‌వర్క్



పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంచికంటి హాల్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్ తదితరులు



పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు



తిరుమలాయపాలెం: బీఎస్పీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు



ఖమ్మంమామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ఖమ్మంలీగల్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాల వేస్తున్న దృశ్యం



ఖమ్మంఅర్బన్: టీడీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మంవైరారోడ్: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కామేపల్లి: కొమ్మినేపల్లిలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



నేలకొండపల్లి: కొత్తకొత్తూరులో పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



కూసుమంచి: పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్‌నాయక్

లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి



ఖమ్మంమయూరిసెంటర్: టీ సేవ్ లోగోను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు



ఖమ్మంరూరల్: పార్టీ కార్యాలయంలో టీ సేవ్ లోగోను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మంరూరల్: లక్షల మంది నిరుద్యోగులు అప్పులు చేసి మరీ సిద్ధమై ఉద్యోగ పరీక్షలు రాయగా, ప్రశ్నపత్రాలు లీకేజీ కావడంతో వారి ఆశలు వమ్మయ్యాయని వైఎస్సార్ టీపీ నాయకులు తుంపాల కృష్ణమోహన్, నంద్యాల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మంఅసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్యాలయంలో కృష్ణమోహన్, ఖమ్మం రూరల్ మండలంలోని సాయిగణేష్‌నగర్ పార్టీ కార్యాలయంలో రవీందర్‌రెడ్డిలు టీ సేవ్ లోగోను వారు ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో దోషులందరికీ శిక్ష పడేలా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాగా, నిరుద్యోగులకు న్యాయం జరిగేలా తమ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలను ఏకం చేస్తున్నారని తెలిపారు. పలు ఉద్యోగ పరీక్షలను రద్దు చేసినందున అభ్యర్థులకు రూ.20వేల చొప్పున శిక్షణ కోసం చెల్లించాలని, ఉద్యోగుల భర్తీ చేసే వరకు నిరుద్యోగి భృతి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తొలుత జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఎండపల్లి వెంకయ్య, తోట చినవెంకటరెడ్డి, ఫసుపులేటి సైదులు, వైవీడీ.రెడ్డి, బత్తిని యాలాద్రి, మద్రి శ్రీనివాస్, పత్తిపాటి అప్పారావు, కొదాటి నరసింహారావు, సురేష్, సగ్గుర్తి సుధాకర్, కందిమళ్ల హరీష్, కంటు రామారావు, వాలేరి సత్యనారాయణ, బాలాజీ, పంబా జయరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురి కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



నేలకొండపల్లి: వీరయ్యను పరామర్శిస్తున్న తుమ్మల

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: ఇటీవల కేన్సర్‌తో ఆస్ట్రేలియాలో మృతి చెందిన ఖమ్మం శ్రీనివాసననగర్‌కు చెందిన డాక్టర్ యేపూరి హర్షవర్ధన్ కుటుంబాన్ని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పరామర్శించారు. ఈమేరకు ఆయన తల్లిదండ్రులు యేపూరి రామారావు–ప్రమీలను పరామర్శించి హర్షవర్ధన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అలాగే, నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన తుమ్మల.. అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను పరామర్శించారు. ఇంకా ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో ఇటీవల మృతి చెందిన చెందిన పుల్లగిరి కాటయ్య కుటుంబాన్ని కూడా తుమ్మల పరామర్శించి మాట్లాడారు. ఈకార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు సాదు రమేష్‌రెడ్డి, సుడా డైరెక్టర్ ఖాదర్ బాబాతో పాటు కోసూరి రమేష్‌గౌడ్, హనుమంతరెడ్డి, మద్ది మల్లారెడ్డి, గుత్తా వెంకటేశ్వరరావు, బండి జగదీష్, తుపాకుల ఏడుకొండలు, జంగం భాస్కర్, గజ్జల వెంకన్న, నీలం కృష్ణ, పెనుగొండ ఉపేందర్, నెల్లూరు చిన్న కొండయ్య, మల్లేశం, కొడకంటి ఆంజనేయులు, గద్దల నరసయ్య, తుపాకుల ఎలగొండ స్వామి, రమేష్, వెన్నపూసల సీతారాములు, మైశా శంకర్, కడియాల శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోండి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. మంగళవారం నగరంలోని 40వ డివిజన్ మోమినాన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేతలతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాదే అమృతమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



కళ్లజోడు అందజేస్తున్న మేయర్ నీరజ

ఆలయానికి వితరణ

ఖమ్మం అర్బన్: నగరంలోని శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల నూతన దేవాలయ నిర్మాణానికి రూ. 10,116లను కొనకంచి వెంకటనారాయణ, కల్యాణి దంపతులు ఆలయ కమిటీకి మంగళవారం అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయమందిస్తున్న విజయమ్మ

తిరుమలాయపాలెం: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన 42 కుటుంబాలకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ మంగళవారం ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పుల ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ..

ఖమ్మంఅర్బన్: ఇటీవల మరణించిన మసూద్ కుటుంబానికి మంగళవారం జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్, చిమ్మపూడి ఉపసర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్లుగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా చనిపోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తా వంశీ, వీరబాబు, జానీ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

ఖమ్మం మామిళ్లగూడెం: హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఖమ్మంకు చెందిన తెలంగాణ నూర్‌బాషా, దూదేకుల ముస్లిం, మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సయ్యద్ భాషాతో పాటు దూదేకుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ సకీనాబీను ఘనంగా సత్కరించారు. బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, వైస్ చైర్మన్ కిషోర్ గౌడ్, ఉపేంద్రచారి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ చేతుల మీదుగా మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు షేక్.సోందు, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రహీంపాషా, ఫరీద్, నాయకులు సైదులు, షేక్ సాహెబ్ హుస్సెన్, షేక్‌మౌలానా, షేక్.షరీఫ్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

తిరుమలాయపాలెం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయరంగాన్ని సంక్షోభంలోకి నెట్టి కార్పొరేట్ శక్తులకు అప్పగించడం, ఉపాధిలేని పేదల పొట్టగొట్టేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మకోమటి నాగేశ్వరరావు యాదగిరి, సోమనపల్లి వెంకటేశ్వర్లు, పులుగుజ్జు వెంకటస్వామి, ఉప్పలయ్య, రాయిండ్ల చిరంజీవి ఎంపీటీసి ఏపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవుల వెంకటేశ్వర్లు

అంబేడ్కర్ విగ్రహ పునఃప్రతిష్ఠాపన

కూసుమంచి: కొన్నేళ్ల క్రితం నేలకొండపల్లి–కూసుమంచి రహదారి విస్తరణలో భాగంగా కూసుమంచిలోని పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించి అట్టి విగ్రహాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. కాగా మంగళవారం పోలీస్‌స్టేషన్ పక్కన స్థలాన్ని కేటాయించి విగ్రహాన్ని పలువురు నాయకులు తిరిగి పునఃప్రతిష్ఠించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఎడవెల్లి ముత్తయ్య, మట్టె గురవయ్య, ఎస్టీ నాయకులు మాతంగి రామస్వామి, చెరకుపల్లి వీరయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ సాహూ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము రోషయ్య, పులిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో వివాదం..

విగ్రహావిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి చేతుల మీదుగా జరగాల్సి ఉండగా.. విగ్రహ కమిటీలో తలెత్తిన విభేదాలతో ఎమ్మెల్యే హాజరు కాలేదు. అంతేకాక శిలాఫలకంలోని పేర్లలో తమకు ప్రాధాన్యత దక్కలేదని కొందరు ఆవిష్కరణకు దూరంగా ఉండటంతో ఆవిష్కరణను వాయిదా వేస్తున్నట్లు ఓ వర్గం పేర్కొనగా.. మరో వర్గం వారు విగ్రహాన్ని ఆవిష్కరించారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

గీతాంజలిలో వీడ్కోలు వేడుక



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పాఠశాల యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని శ్రీనివాసనగర్‌లో గల గీతాంజలి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్‌లు తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

సత్యనారాయణరెడ్డికి ఫెలోషిప్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ సత్యనారాయణ రెడ్డి

ఖమ్మం వైద్యవిభాగం: కలకత్తాలో జరుగుతున్న జాతీయ ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో డాక్టర్ సత్యనారాయణ రెడ్డికి పబ్లిక్ హెల్త్ ఫెలోషిప్ అవార్డు వరించింది. సత్యనారాయణ రెడ్డి వైద్య ఆరోగ్య రంగంలో అనేక హోదాల్లో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్నలను పొందారు. నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచుల ఆహారం, అలవాట్లు, ఆరోగ్య రీత్యా వారు పాటిస్తున్న ఆచారాలను, అనుసరిస్తున్న పద్ధతులను నెలలపాటు చెంచుల గూడేలలో తిరిగి అధ్యయనం చేసినందుకు గాను ఈస్ట్ జార్జియా యూనివర్సిటీ నుంచి కమ్యూనిటీ మెడిసిన్‌లో పీహెచ్‌డీ పొందారు. ప్రజారోగ్యంపై ఆయన వ్రాసిన వ్యాసాలు వివిధ హెల్త్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, ప్రముఖులు ఆయన్ను అభినందించారు.

ఎస్‌బీఐటీలో 'స్కిల్ బిల్డ్' ప్రోగ్రాం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో టాస్క్, ఐబీఎం వారి స్కిల్‌బిల్డ్ ప్రోగ్రాంను మంగళవారం ఎడ్యునెట్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగుపర్చేందుకు సాంకేతిక శిక్షణ దోహదపడుతుందన్నారు. అనంతరం టాస్క్, ఎడ్యునెట్ ఫౌండేషన్ ప్రతినిధి చెన్న బసవను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.దాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, సుభాష్ చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అరుణ్‌గౌడ్‌కు నంది..

ఖమ్మంగాంధీచౌక్: కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన కవి, రచయిత బూడిద అరుణ గౌడ్–రాణిలకు నిర్వాహకులు నంది అవార్డును అందించింది. కళానిలయం సాంస్కృతిక, సేవా సంఘం శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, సినీ నిర్మాతలు, సామాజిక వేత్తలు మురళీధర్, డాక్టర్ సీహెచ్. బద్రినాథ్, సరస్వతీ పీఠం ఉపాసకులు దైవజ్ఞాన శర్మ, కళానియలం కార్యదర్శి ఎ.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

16మంది ఉద్యోగాలకు ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన వారితో ప్రిన్సిపాల్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం టీఎస్‌కేసీ, ఖమ్మం టాస్క్, కేరీర్ గైడెన్స్ సంయుక్తంగా పిరమల్ క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ నిర్వహించిన జాబ్‌మేళాలో 16 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన 125 మంది జాబ్‌మేళాలో పాల్గొనగా ట్రైనీ రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగానికి 16 మంది ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరావు, మెంటర్ వేలాద్రి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల టాస్క్ రీజినల్ కో ఆర్డినేటర్ దినేష్ పాల్గొన్నారు.

నియామకం

కూసుమంచి: బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా బచ్చలికూరి శ్రీకాంత్‌ను నియమితులైనట్లు జిల్లా కార్యదర్శి, పాలేరు ఇన్‌చార్జ్ బి.ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనకు పదవి అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

నగర కార్ ట్రావెల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర కార్ ట్రావెల్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అబ్బాస్, జిల్లా ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక మంచికంటి హాల్‌లో జరిగిన అసోసియేషన్ సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా సమీ బాయ్, కోశాధికారిగా ప్రకాశ్, ఉపాధ్యక్షులుగా సైదిరెడ్డి, జహంగీర్, శ్రీను, కార్యదర్శులుగా నవీన్‌రెడ్డి, రహీంభాయ్, శీనన్నలతో పాటు మరి కొంత మందిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ బాధ్యులు తెలిపారు.

బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

కామేపల్లి(కారేపల్లి): మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గానికి చెందిన కామేపల్లి మాజీ జెడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మండలంలోని కొమ్మినేపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్టీలో పొంగులేటికి అన్యాయం జరగగా, రాజకీయ లబ్ధి కోసం ఆయనను సస్పెండ్ చేశారన్నారు. ఏ పార్టీలో చేరినా పొంగులేటి వెంట నడవాలనే నిర్ణయం మేరకు రాజీనామా చేసినట్లు తెలిపారు. మల్లిబాబుతో పాటు రాజీనామా చేసిన వారిలో ప్రజాప్రతినిధులు, నాయకులు మేకల మల్లికార్జున్‌రావు, ధరావత్ లాలు, బండి ఉపేందర్, బానోత్ లక్ష్మానాయక్, చల్లా మల్లయ్య, చింతల పెద్దవెంకయ్య, బాదావత్ నాగరాజు, రాయల నాగ శంకర్, పగిడిపల్లి రాములు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లిబాబు